క్లుప్తంగా

నిరు పేదలకు వస్త్రాల పంపిణీ



గుంటూరు మెడికల్: అల్బీనా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం నాయుడుపేట గార్బేజ్ డంపింగ్ యార్డు వద్ద ఉన్న నిరుపేదలు వంద మందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు సభ్యులు సీహెచ్.అరవిందకుమారి రూ. 10వేలు, డాక్టర్ అంచా శ్రీనివాసన్ రూ. 5వేలు, ఫరీద్ అహ్మద్ రూ. 2వేలు, ఇతర సభ్యులు విరాళాలు అందించినట్లు అల్బీనా చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు జాలాది సెల్వరాజ్ తెలిపారు. కార్యక్రమంలో జె.హెచ్.మేరి, సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అభ్యర్థులకు ర్యాంకర్లతో ఉచిత అవగాహన

గుంటూరు ఎడ్యుకేషన్: టీఎస్పీఎస్సీ త్వరలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు యువ గ్రూప్-2 ర్యాంకర్లతో ఉచిత అవగాహన తరగతుల్ని ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ పి. కృష్ణప్రదీప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గ్రూప్-2 అధికారులు ఎస్.రాజు (ఎంపీవో), ఆనంద్‌కుమార్ (ఏసీటీవో), సాయి స్ఫూర్తి (ఏఎస్‌వో), శాలిని (ఏసీటీవో), శ్రీలతా రెడ్డి (ఏఎంవీఐ) తదితరులు పాల్గొనే సదస్సులో పాలిటీ, చరిత్ర, తెలంగాణ మూవ్‌మెంట్, సోషల్ స్ట్రక్చర్ తదితర సబ్జెక్టులపై విశ్లేషణాత్మక అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. గ్రూప్-2కు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని,వివరాలకు 91332 37733, 040-35052121 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు నగరపాలక సంస్థలో స్పందన

నెహ్రూనగర్: ప్రజల నుంచి స్థానిక సమస్యలపై అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికంగా పరిష్కారం కాని సమస్యలపై నేరుగా తమకు అర్జీలు అందజేయవచ్చని ఆమె సూచించారు. సచివాలయాల్లోనూ ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

మానసిక దివ్యాంగులకు దుస్తుల పంపిణీ

నెహ్రూనగర్: మానవత సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం దాక్షిణ్య సంస్థలో మానసిక దివ్యాంగులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి. లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దాక్షిణ్య సంస్థ అధ్యక్షుడు టి.వి.రావు, మానవత సంస్థ చైర్మన్ పి. రమేష్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఎన్. అరవింద్ పాల్గొన్నారు.

6న గ్రూప్-1 ప్రిలిమినరీ ఉచిత ఆన్‌లైన్ నమూనా పరీక్ష

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సన్నద్ధమతున్న అభ్యర్థులకు 6న ఉచిత ఆన్‌లైన్ నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాన్నూరు రోడ్డులోని టార్గెట్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అన్నపురెడ్డి ఉషారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జనరల్ స్టడీస్ పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 మోడల్ పరీక్షలు ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గ్రూప్-1 హాల్ టికెట్, మొబైల్ నంబరుతో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి టార్గెట్ ఐఏఎస్ అకాడమీ ఆంధ్ర యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, వివరాలకు 9030562728, 9440989629 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

మద్యం మత్తులో వివాదం : వ్యక్తి మృతి



మణికంత మృతదేహం

పట్నంబజారు: మద్యం మత్తులో జరిగిన వివాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేవీపీకాలనీకి చెందిన రాయ మణికంత (25) హోటళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. వ్యసనాలకు బానిసగా మారిన అతడు ఇంటికి వెళ్లకుండా నిత్యం రోడ్లపైన ఉంటుంటాడు. ఈ క్రమంలో గతనెల 31వ తేదీ రాత్రి మద్యం తాగి జీజీహెచ్ పక్కన ఉన్న బస్‌స్టాప్‌లో నిద్రించాడు. ఈక్రమంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులతో వివాదం జరిగింది. దీంతో ఆ ఇద్దరు కలిసి పక్కనే ఉన్న రాళ్లు తీసుకుని మణికంత తలపై తీవ్రంగా కొట్టి గాయపరిచడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్న తెలిపారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శనీయం

ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, ఉండవల్లి శ్రీదేవి, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ లాలుపురం రాము

పట్నంబజారు: ఇది జగనన్న నవశకమని, ఇక రాష్ట్రానికి నవోదయమేనని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరి, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి చెప్పారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నాడు-నేడు పథకాన్ని అమలు చేయాలని స్వయంగా ప్రధానమంత్రి సూచించడమే ప్రభుత్వ ఉత్తమ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం సమసిపోవాలంటే అందరూ విద్యావంతులు కావడమొక్కటే శాశ్వత పరిష్కారమని గుర్తించి, పేద విద్యార్థులు సైతం ఉన్నత విద్య అభ్యసించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.

ఫించన్ల పంపిణీ

32వ డివిజన్‌లో కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యేలు మద్దాళి గిరి, ఉండవల్లి శ్రీదేవి, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకష్ణ (ఆచారి) కలసి ఫించన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెప్పిన మాటకు కట్టుబడి ధపాలుగా ఫించన్లు పంపిణీ చేస్తూ, పేదలకు సీఎం జగన్ అండగా ఉంటున్నారని కొనియాడారు.

నవరత్నాల లోగో ఆవిష్కరణ

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో హైదర్ ఆలీ, అల్తాఫ్ బాషా ఆధ్వర్యంలో ఢిల్లీ కార్మికులు టైల్స్‌పై ప్రత్యేకంగా ప్రింట్ చేసిన నవరత్నాల లోగోను లేళ్ల అప్పిరెడ్డి ఆవిష్కరించారు. అన్ని వర్గాలకు నిష్పక్షపాతంగా లబ్ధిని చేకూర్చుతున్న నవరత్నాల కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), డెప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, పార్టీ నేతలు బందా రవీంద్రనాథ్, ఆతుకూరి ఆంజనేయులు, అంగడి శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం వచ్చింది.. ఆనందం తెచ్చింది

- నగర ప్రజల్లో జోష్
- మిన్నంటిన సంబరాలు
- పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు, కేక్ కటింగ్‌లు
- ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు చెప్పిన సిబ్బంది



కలెక్టర్‌కు బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎన్జీవో నేతలు



పోలీసు అధికారులతో కలసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా తదితరులు



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్



సిబ్బందితో కలసి కేక్ కట్ చేయిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు మెడికల్: నగరంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకల సందడి నెలకొంది. గుంటూరులోని ఏపీ ఎన్జీవో జిల్లా కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్‌కుమార్‌కు పలువురు యూనియన్ నేతలు మొక్కలు, పూలబొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీ ఎన్జీవో నేతలు కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి, ఇరిగేషన్ ఎస్‌ఈ ఉమామహేశ్వరరావు, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, డీఈఓ శైలజ, డీఎంహెచ్ఓ డాక్టర్ సుమయఖాన్, డీపీఓ కేశవరెడ్డి, ఇన్‌చార్జి ఆర్డీ డాక్టర్ యాస్మిన్‌లను మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయంలో...

పట్నంబజారు: నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫాకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఆయన కార్యాలయంలో ఆదివారం పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్పొరేటర్లు కలసి పుష్పగుచ్ఛాలు, స్వీట్స్ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నగర ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు, విద్యుత్, హౌసింగ్, తహసీల్దారు కార్యాలయం, మెప్మా, పోలీసు విభాగం అధికారులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు హైదర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళ నాయకురాలు నూరి ఫాతిమా, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో..

నెహ్రూనగర్: నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి ఆనందంగా జీవించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆకాంక్షించారు. ఆదివారం నూతన సంవత్సర వేడుకలను కమిషనర్ చాంబర్‌లో నిర్వహించారు. అదనపు కమిషనర్ పెద్ది రోజా, డెప్యూటీ కమిషనర్లు టి. వెంకటకృష్ణయ్య, బి. శ్రీనివాసరావు, సీపీ మూర్తి, సీఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, మేనేజర్ వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం హెనీ క్రిస్టినా, సురేష్‌కుమార్ దంపతులను కలసిన ఎస్టీయూ నాయకులు నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డీఈవో పి.శైలజను కలసి, నూతన సంవత్సర క్యాలండర్, డైరీ అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేరా మోహనరావు, చందా నరసింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్. రామచంద్రయ్య, నాయకులు సీహెచ్. వెంకటేశ్వరరావు, పి. శ్రీనివాసరావు, కె.వి.రమణ, వీరేంద్ర ప్రసాద్, బి. కృష్ణకిశోర్, వెంకట్రావు, వీరయ్య పాల్గొన్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

గుంటూరు వెస్ట్: జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డికి జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉన్నతాధికారైనా విజయం సాధించాలంటే సిబ్బంది, సహచర బృందం సహకారం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. తనకు పూర్తి మద్దతుగా నిలిచి, ప్రజాపాలనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి, వివిధ ఉద్యోగ సంఘ నాయకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి, డీఆర్వో చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, జెడ్పీ సీఈఓ డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డీఎస్ఓ పద్మశ్రీ , హౌసింగ్ పీడీ సాయినాథ్ కుమార్, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు భాస్కరనాయుడు, లలిత, మెప్మా పీడీ వెంకట నారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, సీపీఓ శేషశ్రీ , జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ అబ్దుల్ రఫీక్, వార్డు సచివాలయాల జిల్లా అధికారి మోహన్‌రావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ బ్రహ్మయ్య, సివిల్ సప్‌లైస్ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జీఎంసీ అదనపు కమిషనర్ పి.రోజా, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

డీపీఓలో నూతన సంవత్సర వేడుకలు

నగరంపాలెం: జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లోని స్పందన హాల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కొత్త సంవత్సర కేక్-2023ను జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ కట్ చేసి, పలువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ ఏడాది అంతటా అందరికీ మంచి జరగాలని, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా, నిజాయితీగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ కె.సుప్రజ (పరిపాలన), ఎ.శ్రీనివాసరావు (క్రైం), అనిల్‌కుమార్ (ఎల్‌అండ్‌ఓ), కె.కోటేశ్వరరావు (ఏఆర్), డీపీఓ ఏఓ వరలక్ష్మి, పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ రాజకుమారి



హెనీ క్రిస్టినా, సురేష్‌కుమార్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్న ఎస్టీయూ నాయకులు

వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు



పూజలు చేస్తున్న బాలస్వామిజీ, కృష్ణప్రసాద్ దంపతులు

తెనాలిటౌన్: గంగానమ్మపేటలోని విద్యాపీఠంలో పూజ్యశ్రీ బాలస్వామిజీ ఆధ్వర్యంలో ధనుర్మాస వ్రత పూజ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతినిత్యం మేలు కొలుపు, గోదా రంగనాథులకు అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, ఆరగింపు, తిరుప్పావై గోష్టి నిర్వహిస్తున్నారు. ధనుర్మాస విశిష్టతను బాలస్వామిజీ ఆదివారం భక్తులకు వివరించారు. ఉభయదాతలు నోముల సురేష్, నాగలక్ష్మి దంపతులు (గుడివాడ), బొద్దు శివశంకర కోటేశ్వరరావు, వెంకటలక్ష్మికుమారి దంపతులు, గొడవర్తి రాధాకృష్ణమూర్తి, శిరోమణి దంపతులు, యడపాలపాటి శ్రీరాములు, వెంకటనాగ సుబ్బమ్మ దంపతులు, కిలారి రమేష్‌బాబు, బాల సరస్వతీ దంపతులు పూజలు నిర్వహించారు. వ్రత మహోత్సవాల ప్రత్యేకతను భక్తులకు వివరించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సాలిగ్రామ మఠం సభ్యులు ఎం.రమణయ్య, శ్రీ విద్యా పీఠం సభ్యులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ



బియ్యం అందజేస్తున్న క్లబ్ వ్యవస్థాపకులు సుబ్రమణ్యం

తెనాలి టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైకుంఠపురం వద్ద పోలేరమ్మ గుడి నిర్వాహకులకు ఆదివారం 100 కిలోల బియ్యాన్ని క్లబ్ వ్యవస్థాపకులు లయన్ కాకరపర్తి సుబ్రమణ్యం అందజేశారు. పోలేరమ్మ గుడి వద్ద చక్కెర పొంగలి, పులిహోర ప్రసాదాల తయారీకి అవసరమైన బియ్యాన్ని అందించినట్లు సుబ్రమణ్యం తెలిపారు. ఆంగ్ల సంవత్సరాది నాడు ప్రసాదాల తయారీకి బియ్యం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం పోలేరమ్మ గుడి దగ్గర ప్రసాదాల పంపిణీ జరుగుతుందన్నారు. అవసరమైన పేద వారు, దివ్యాంగులకు చక్రాల కుర్చీలు ఇస్తామని, కావాల్సిన వారు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ నేరెళ్ల కృష్ణమోహనరావు, లయన్ కిక్కురి చిన్నకృష్ణారెడ్డి, లయన్ పాదర్తి వెంకటేశ్వరరావు, లయన్ పబ్బిసెట్టి మాధవ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

10న ధర్మసత్రం దుకాణాల వేలం

తెనాలి: దేవదాయ శాఖ పరిధిలో స్థానిక బోసురోడ్డులోని కాకుమాను శంకరుని ధర్మసత్రానికి చెందిన 12, 14 దుకాణాలను మూడేళ్ల అద్దె లైసెన్సుతో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నారు. దేవదాయ అధికారుల సమక్షంలో ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే ఈ వేలంలో ఆసక్తి గల వారు పాల్గొనవచ్చని ధర్మసత్రం కార్యనిర్వహణాధికారి మండెపూడి పానకాలరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

● హ్యాపీ న్యూ ఇయర్ సర్ !



ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

పింఛన్లపై ప్రతిపక్షాలు అనధికార రాద్ధాంతం

ఎమ్మెల్యే ముస్తఫా



లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా తదితరులు

పట్నంబజారు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వృద్ధాప్య, వితంతు పింఛనుదారులకు రూ. 250 పెరిగిన క్రమంలో ఆదివారం తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా ఒకటో డివిజన్ నవభారత్ కాలనీలో పింఛనుదారులకు రూ. 2,750 అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పింఛన్లు పెంచితే, తొలగించారంటూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం తగదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి, తూర్పు మహిళ నాయకురాలు నూరి ఫాతిమా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో శైలజ, సంఘ నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను డీఈవో పి.శైలజ ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగంపై ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి వేల కోట్ల రూపాయల్ని ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఆయన చేస్తున్న కృషికి విద్యాశాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై.థామస్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పున్నారెడ్డి, శేషిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజేంద్ర పాల్గొన్నారు.

ముక్కోటి పూజలకు వైష్ణవాలయాలు సిద్ధం

చేబ్రోలు: చారిత్రక ప్రసిద్ధి చెందిన చేబ్రోలులోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం, ఆదికేశవస్వామి దేవస్థానాల్లో సోమవారం తెల్లవారుజామున ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీరంగపురం, వడ్లమూడి, శలపాడు, నారాకోడూరు తదితర గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లోనూ ముక్కోటి పూజలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దేవదేవులు ప్రత్యేక అలంకారంలో దర్శనమిస్తారు. ఈ ద్వారం నుంచి వెళ్లి స్వామిని దర్శించుకోవడం అత్యంత పుణ్యప్రదంగా భక్తులు భావిస్తారు. ముక్కోటి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు దేవదాయ శాఖాధికారులు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



షేక్ సద్దాం హుస్సేన్ మృతదేహం

పెదకాకాని: గుర్తు తెలియని వాహనాన్ని బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పెదకాకాని పోలీసుస్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. గుంటూరు శారదా కాలనీకి చెందిన షేక్ సద్దాం హుస్సేన్(30) విజయవాడ ఆటోనగర్‌లోని టైర్ల కంపెనీలో పనిచేస్తున్నాడు. రోజూ ఉదయం 9 గంటలకు బైక్‌పై వెళ్ళి రాత్రి 10 గంటల సమయంలో తిరిగి ఇంటికి చేరుకుంటాడు. ఎప్పటి మాదిరిగానే విజయవాడ వెళ్ళిన ఆయన తిరిగి శనివారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో ఇంటికి బయలు దేరాడు. బైక్ పెదకాకాని పోలీసుస్టేషన్ సమీపంలోకి చేరుకునే సరికి జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొన్నాడు. ఘటనలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఖాదర్‌బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బండారు సురేష్‌బాబు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం ఆదివారం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

వీల్‌చైర్ అందజేత

తెనాలి టౌన్: కొలకలూరు గ్రామంలోని కొమ్మమూరు కాల్వ కట్టపై నివసిస్తున్న సంచార జాతులకు చెందిన వికలాంగురాలు ఈగ రాములమ్మకు రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా వీల్ చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి శివ, జిల్లా అధ్యక్షుడు కె.సునీల్ సందీప్, ఏపీయుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు షేక్ నాగూర్‌మీరా, కార్యదర్శి నాగిరెడ్డి, ఐజేయు సభ్యులు ఓ.మార్కేండేయులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భక్తవత్సలరావు, జొన్న రాజేష్, కంకిపాటి రమేష్‌బాబు, సుధాకర్, రామకృష్ణ, మణి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి చెరువులో పడిన కారు

పెదకాకాని: కారు అదుపు తప్పి చెరువులో పడిన ఘటన ఆదివారం వెనిగండ్ల శివారులోని పులగం వారి చెరువు వద్ద జరిగింది. గుంటూరుకు చెందిన సుబ్బారావు అతని స్నేహితుడు అగతవరప్పాడు వైపు నుంచి కారులో వెనిగండ్ల వైపు బయలుదేరారు. వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి చెరువులో పడింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు డోర్లు తీసుకుని బయట పడటంతో ప్రాణాపాయం తప్పింది. చుట్టుపక్కల వారు, ఆ మార్గంలో ప్రయాణించేవారు అక్కడికి చేరుకుని సహాయ సహకారాలు అందించారు. ఆటోనగర్ నుంచి క్రేన్‌ను పిలిపించి చెరువులో పడిన కారును ఒడ్డుకు చేర్చారు. చెరువు కట్ట టర్నింగ్‌లో ప్రమాదాలు జరగకుండా అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

హరికథా భాగవతార్‌కు సత్కారం



తెనాలి: పట్టణంలో జరుగుతున్న ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన సభలో ఎన్టీఆర్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కంచర్ల ఏడుకొండలు, దేవిశెట్టి భాస్కర్ ప్రసంగించారు. సమీక్షకులతోపాటు స్థానిక హరికథా భాగవతార్, రంగస్థల కళాకారుడు నరాలశెట్టి సాంబశివరావును సత్కరించారు. వెంపటి సత్యనారాయణ, మాదల కోటేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, అజీజ్, రాధాకృష్ణమూర్తి, కంచర్లనాగభూషణం పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తెనాలి టౌన్: నూతన సంవత్సరం సందర్భంగా కొల్లావారి వీధిలోని మహాత్మా సేవాశాంతి ఆశ్రమంలో వృద్ధులకు ఆదివారం డాక్టర్ దొండపాటి నాగమనోజ్ఞ దుప్పట్లు పంపిణీ చేశారు. ఆశ్రమ వాసులకు మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో డి.వి.ప్రసాద్, సాయి లక్ష్మి ప్రజ్ఞ, వి.కార్తీక, వి.గిరిధర్ పాల్గొన్నారు.